# DMS SVH College of Engineering

## Engineers day 2k17 Celebration

## EENADU ENGINEERS DAY NEWS COVERAGE

# సమాజంలో ఇంజినీర్ల పాత్ర కీలకం

**కళాశాలల్లో ఘనంగా ఇంజినీర్ల దినోత్సవం**

**16-09-2017**



బాలకృష్ణమూర్తిని సత్కరిస్తున్న ఎస్వీహెచ్ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు

**పోర్టురోడ్డు, న్యూస్‌టుడే:** సమాజంలో ఇంజినీర్ల పాత్ర కీలకమని కృష్ణా విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డా.ఆర్.కిరణ్‌కుమార్ అన్నారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని కృష్ణా విశ్వవిద్యాలయ ఇంజినీరింగ్ కళాశాలలో వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కిరణ్‌కుమార్ మాట్లాడుతూ మోక్షగుండం విశ్వేశ్వరయ్య అడుగుజాడల్లో విద్యార్థులు నడవాలని కోరారు. పలువురు అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

★ డీఎంఎస్ఎస్వీహెచ్ ఇంజినీరింగ్ కళాశాలలోనూ విశ్వేశ్వరయ్యకు ఘన నివాళులర్పించారు. పోలవరం ప్రాజెక్ట్‌లో పనిచేస్తున్న డిప్యూటీ ఈఈ కె.బాలకృష్ణమూర్తి పోలవరం ప్రాజెక్ట్ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. సివిల్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, గిరిప్రసాద్, ఆయా విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**-Presented By**

**S.MYTHREYA(PRO)**

**ASST PROF (CSE)**

సాక్షి
కృష్ణాజిల్లా | శనివారం |
సెప్టెంబర్ | 16 | 2017

Presented By
S.MYTHREYA(PRO)
ASST PROF(CSE)

# విద్యార్థులు సమాజ నిర్మాతలుగా ఎదగాలి

## డీఎంఎస్ ఎస్వీహెచ్ ఘనంగా ఇంజినీర్స్ డే

కోనేరుసెంటర్ : డీఎంఎస్ ఎస్వీహెచ్ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని ఇంజినీర్స్ డేను ఘనంగా నిర్వహించారు. పోలవరం ప్రాజెక్టులో పనిచేస్తున్న డెప్యూటీ ఈఈ కె. బాలకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఇంజినీర్స్ డే ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. నైపుణ్యం, నిబద్ధత, కష్టపడేతత్వం ఉంటే సమాజానికి మంచి నైపుణ్యం గల ఇంజనీర్లు వస్తారని చెప్పారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డి. శ్రీనివాసరావు మాట్లాడుతూ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చేసిన సేవలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. తద్వారా మంచి ఇంజినీర్లుగా దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని సూచించారు. అనంతరం బాలకృష్ణను కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. వివిధ విభాగాధిపతులు, సివిల్ అధ్యాపకులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



డెప్యూటీ ఈఈ బాలకృష్ణను సత్కరిస్తున్న ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, విశ్వేశ్వరయ్య చిత్రపటం వద్ద నివాళి

**-Presented By**
**S.MYTHREYA(PRO)**
**ASST PROF (CSE)**

ఆంధ్రజ్యోతి 17
మచిలీపట్నం
కృష్ణా। శనివారం 16 సెప్టెంబరు 2017

# పోలవరం ప్రాజెక్టు ఇంజనీర్ల ప్రతిభకు దర్పణం

## డిప్యూటీ ఈఈ బాలకృష్ణమూర్తి

**మచిలీపట్నం-టౌన్:** పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో ఇంజనీర్ల ప్రతిభ అభినందనీయమని పోలవరం ప్రాజెక్టు డిప్యూటీ ఈఈ కె.బాలకృష్ణమూర్తి అన్నారు. ఇంజనీర్స్ డే సందర్భంగా ఎస్వీహెచ్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ, ఇంజనీర్ల సేవలు సమాజ అభివృద్ధికి ఎంతో దోహదపడతాయన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో పనిచేయడం ఒక అదృష్టంగా భావిస్తున్నామన్నారు.



పోలవరం ప్రాజెక్టు డిప్యూటీ ఈఈ బాలకృష్ణమూర్తి, ఎస్వీహెచ్ కళాశాల అధ్యాపకులు

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.డి.శ్రీనివాసరావు, సివిల్ విభాగ అధిపతి ప్రొఫెసర్ జి.గిరిప్రసాద్, వివిధ శాఖల అధిపతులు పాల్గొన్నారు.

Estd. 1938

ఆంధ్రప్రభ

Journalism first!

శనివారం

**-Presented By**
**S.MYTHREYA(PRO)**
**ASST PROF (CSE)**



# విశ్వేశ్వర్యయ్య సేవలు స్ఫూర్తిదాయకం

- ఘనంగా ఇంజినీర్స్ డే..

**మచిలీపట్నం టౌన్, సెప్టెంబర్ 15 (కెఎన్ఎన్):** స్థానిక డిఎంఎస్ఎస్‌విహెచ్ ఇంజినీరింగ్ కళాశాలలో సివిల్ డిపార్ట్ మెంట్ ఆధ్వర్యంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినం సందర్భంగా శుక్రవారం ఇంజినీర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలవరం ప్రాజెక్టులో పనిచేస్తున్న డివై ఇఇ కె బాలకృష్ణ మూర్తి మాట్లాడుతూ ఇంజినీర్స్‌డే ప్రాముఖ్యత, ఇంజినీర్లు ఎలా ఉండాలి, ఎలా పనిచేయాలి అనే విషయాలు గురించి వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డి శ్రీనివాసరావు మాట్లాడుతూ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చేసిన సేవల నుంచి విద్యార్థులు స్ఫూర్తి పొంది, మంచి ఇంజినీర్లుగా తయారవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు, సివిల్ అధ్యాపకులు, అధ్యాపకసిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



ఇంజినీర్స్ డే లో పాల్గొన్న అధ్యాపకులు